80 విద్యుత్ కనెక్షన్లు ప్రారంభం

పెద్దేముల్, జనవరి 11: మండల పరిధి లోని చైతన్యనగర్ గ్రామంలో నూత నంగా 80 విద్యుత్ మీటర్ల కనెక్షన్లు ఇచ్చినట్లు తాండూరు విద్యుత్ ఏడీఈ ఆదినారాయణ తెలిపారు. గురువారం సర్పంచ్ లలితతో కలిసి కనెక్షన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'పీఎం జన్ మన్' (ప్రధానమంత్రి జన్ జాతీయ ఆదివాసీ న్యాయ్ అభియాన్)లో భా గంగా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కనెక్షన్లను ఇచ్చినట్లు తెలి పారు. కార్యక్రమంలో పెద్దేముల్ ఇన్ చార్జి ఏఈ కె.వెంకట్‌నాయుడు, లైన్ ఇన్‌స్పెక్టర్ రాములు, పంచాయతీ కార్య దర్శి నాగరాణి పాల్గొన్నారు.

విశ్వకర్మ సంఘం నూతన కార్యవర్గం

మర్పల్లి, జనవరి11: విశ్వకర్మ మండలాధ్యక్షుడిగా వడ్ల వెంకటేశం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలో మండల విశ్వకర్మ సంఘం సమావేశం ఏర్పాటు చేసి మండలాధ్యక్షుడిగా వడ్ల వెంకటేశం, ఉపాధ్యక్షుడిగా అవుసలి వెంకటాచారి, కార్యదర్శిగా వడ్ల మురహరి, ఉపకార్య దర్శిగా వడ్ల మౌనేశ్వర్, కోశాధికారిగా కమ్మరి నరేశ్, ఉప కోశాధికారిగా నర సింహాచారి, సలహదారుగా కమ్మరి రాములు, ఉప సలహాదారుడిగా కమ్మరి రవీందర్‌ను ఎన్నుకున్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

మహర్షి వేదిక్ సంస్థ గురువు టోని నాడార్ కన్హా శాంతివనంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

సమావేశంలో పాల్గొన్న మహర్షి వేదిక్ సంస్థ గురువు టోని నాడార్, కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి

సమావేశంలో పాల్గొన్న మహర్షి వేదిక్ సంస్థ ప్రతినిధులు, అభ్యాసకులు

నందిగామ, జనవరి 11 : ధ్యానంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మహర్షి వేదిక్ సంస్థ గురువు టోని నాడార్ అన్నారు. నందిగామ మండలంలోని కన్హా శాంతి వనంలో ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక సంస్థ మహర్షి వేదిక్ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి కోసం 10 వేల మందితో 13 రోజులుగా ధ్యాన అసెంబ్లీని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గురువారం గ్లోబల్ యూనియన్ ఆఫ్ సైంటిస్ట్స్ ఫర్ పీస్ ప్రతినిధుల ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాడార్ హాజరై మాట్లాడుతూ.. ధ్యానం చేయడంతో వ్యక్తిగత, ప్రపంచశాంతికి ఉపయోగపడుతుందని సాంకేతికంగా నిరూపించబడిందని తెలిపారు. ధ్యానం ద్వారా ఒత్తిడి, విసుగు చెందడం లాంటి సమస్యలను అధిగమించవచ్చన్నారు. ఈ సందర్భంగా కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి కార్యక్రమంలో పాల్గొని ఆధ్యా త్మిక సందేశాన్ని ఇచ్చారు. ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకో వడం ద్వారా మానసిక ప్రశాతంత లభిస్తుందన్నారు. శ్రీరామ చంద్ర మిషన్ సంస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రంగా ఏర్పాటు చేసి ధ్యానం, ఆధ్యాత్మికత ద్వారా ప్రపంచ శాంతికి కృషి చేస్తున్నదని చెప్పారు. ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రపంచానికి శాంతి సందేశం ఇచ్చిందన్నారు. ధ్యానం ద్వారా మానవుడు పరివర్తనం చెంది చెడు వ్యసనాలను అధిగ మించి మంచి వైపు పయనిస్తాడని స్పష్టం చేశారు. కార్యక్ర మంలో ప్రపంచంలోని 139 దేశాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 10 వేల మంది అభ్యాసకులు, మహర్షి వేదిక్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

దోమ, జనవరి 11: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఎంపీపీ అనసూయతో కలిసి 68 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ.68,07888 విలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి స్థాయిలో ప్రభుత్వం కొలువుదీరిన అనంతరం చెక్కులతో పాటు తులం బంగారం అందజేసి ఎన్నికల హామీని నిలబెట్టుకుంటామన్నారు. పరిగి అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రైల్వేలైన్ ఏర్పాటుతో పాటుగా నేవీరాడార్ పరికరాల తయారీ కేంద్రానికి రూ.ఐదు వేల కోట్ల విలువగల పనులకు అనుమతులు తీసుకున్నామన్నారు. అనంతరం ఆయన దోమ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పీఆర్‌టీయూ క్యాలెండర్‌తో పాటు ప్రజాటైమ్స్ దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు అనిత, విజయ, రాములు, నర్సింహులు, జగ్గారెడ్డి, సర్పంచ్‌లు నరేందర్ రెడ్డి, కోళ్ల సురేశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ముగ్గుల, పతంగుల పోటీలు

బొంరాస్‌పేట, జనవరి 11 : మండల కేంద్రం లోని బాలికల ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు గురు వారం ముగ్గులు, పతంగుల పోటీలు నిర్వ హించారు. చిన్నారులు పలు రకాల రం గులతో ఆకర్షణీయమైన ముగ్గులు వేశారు. విద్యార్థులకు హెచ్‌ఎంలు అనిల్ కుమార్, కాశీపతి పతంగులు పంపిణీ చేయగా విద్యా ర్థులు వాటిని ఎగుర వేశారు. ముగ్గులు వేసిన విద్యార్థినులను ఉపా ధ్యాయినీలు శ్రీప్రియ, లక్ష్మీ, అనురాధ అభినందించారు. మం డ లంలోని ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యా ర్థినులు ఉత్సాహంగా ముగ్గులు వేశారు. గుబ్బ డితండాలో పాటల పోటీలు నిర్వహించారు

విద్యార్థులకు పతంగులు పంపిణీ చేసిన హెచ్‌ఎంలు

సాంకేతిక సమస్యతో వంటగ్యాస్ కొరత

వినియోగదారులు ఆందోళన పడొద్దు

వికారాబాద్, జనవరి 11: వికారాబాద్ గ్యాస్ వినియోగదారులకు బుకింగ్ ప్రకారం తమ ఇంటి వద్దకే గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ గురు వారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పట్టణంలో గత రెండు రోజులుగా గ్యాస్ కొరత ఉందని స్థానిక అంబికా గ్యాస్ ఏజెన్సీ వద్ద చాలా మంది వినియోగదారులు క్యూ కడుతున్నారని తెలి సిందన్నారు. సంబంధిత హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ సేల్స్ అధికారితో సంప్రదించామన్నారు. గ్యాస్ ప్లాంట్ లో సాంకేతిక సమస్యల వల్ల తాత్కాలిక అంతరాయం ఏర్పడిందని, బుకింగ్ ప్రకారం వినియోగదారులకు గ్యాస్‌సిలిండర్‌ను వారి ఇంటి వద్దకు చేరుస్తారని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, అందరు సహకరించాలని కోరారు.

రూ.21.75 లక్షల ఎల్‌వోసీల పంపిణీ

ఎల్‌వోసీలను అందజేస్తున్న తిరుపతిరెడ్డి

బొంరాస్‌పేట/కొడంగల్, జనవరి 11: కొడంగల్ నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన బాధితులు నిమ్స్‌లో చికిత్స పొందుతుండగా వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.21.75 లక్షల ఆర్థిక సాయం ఎల్‌వోసీలను కాంగ్రెస్‌పార్టీ కొడం గల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి గురువారం పంపిణీ చేశారు.
దుద్యాల మండలం ఈర్లపల్లి గ్రా మానికి చెం దిన విఠల్‌కు రూ.మూడు లక్షలు, బొంరాస్ పేట మండలం ఏర్పుమళ్ల గ్రా మానికి చెందిన హరీశ్‌గౌడ్‌కు రూ.మూడు లక్షలు, దౌల్తాబాద్ మండలం బాలంపేటకు చెందిన రాములుకు రూ.లక్ష, చంద్రకల్ గ్రామానికి చెందిన సాయి కుమార్‌కు రూ.మూడు లక్షలు, దౌల్తాబాద్‌కు చెందిన కృష్ణలీలకు రూ.మూడు లక్షలు, మద్దూరుకు చెందిన బషీర్‌కు రూ.3.75 లక్షలు, మహిపాల్‌గౌడ్ కుటుంబ సభ్యులకు రూ.ఐదు లక్షల ఎల్‌వోసీలను తిరుపతిరెడ్డి అందజేశారు.

రాజకీయ నాయకులతో సమావేశమైన అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

పార్టీల నేతలతో భేటీ

కొడంగల్, జనవరి 11 : కొడంగల్ పట్ట ణంలోని తహసీల్దార్ కార్యాల యంలో గురువారం అదనపు కలెక్టర్ లింగ్యానా యక్ రాజకీయ పార్టీల నేతలతో సమా వేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో అర్హులైన వారి పేర్ల నమోదుకు ఈ నెల 20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహిస్తున్నామని.. అర్హులైన వారు తమ పేర్లు నమోదు చేసుకునే విధంగా చూడాలని లింగ్యానాయక్ నాయకులను కోరారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

బొంరాస్‌పేట, జనవరి 11 : మండలంలోని తుంకిమెట్ల గ్రామంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం ఏడవ వార్షికోత్సవం సందర్భంగా గురువారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సరస్వతి భజన మండలి బృందం కళాకారులచే భజన కీర్తనలు ఆలపించారు.

కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు

భూమిని కేటాయించండి

కలెక్టర్‌ను కలిసిన జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి

వికారాబాద్, జనవరి 11 : జిల్లాలో కొత్త కృషి విజ్ఞాన కేం ద్రం ఏర్పాటుకు గురువారం కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయానికి 50 ఎకరాల ప్రభుత్వ భూమిని ఉచి తంగా కేటాయించాలని కోరుతు హైదరాబాద్‌లోని రాజేంద్రన గర్ లోని హార్టికల్చర్ కాలేజ్ అసోసి యేట్ డీన్ డాక్టర్ చీనా నాయక్, హార్టికల్చర్ యూని వర్సిటీ డైరెక్టర్ డాక్టర్ కిరణ్ కుమార్‌తో పాటు జిల్లా ఉద్యా నవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి డి. చక్ర పాణి గురువారం కలెక్టర్ నారాయణరెడ్డి కలి శారు. తెలంగాణ రాష్ట్రానికి 15 కృషి విజ్ఞాన కేంద్రాలను కేటాయించా రని.. ఇందులో భాగంగా జిల్లాలో కృషి విజ్ఞాన కేంద్రం కేటా యింపు కోసం కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి కొడంగల్ నియోజకవర్గంలో భూమిని కేటాయిస్తామన్నారు.

అధికారులు చురుకుగా పనిచేయాలి

ఎస్పీ కోటిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్, జనవరి 11 : ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో పని చేసే అధికారులు చురుకుగా, సమయస్ఫూర్తితో, ముందు చూపుతో పని చేయాలని వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో సంవత్సర సమీ క్షలో భాగంగా జిల్లా ఇన్ఫర్మేషన్ టెక్నా లజీ కోర్ టీం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఐటీసీటీ ముఖ్య విభాగం, పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అన్ని రకాల ఆన్‌లైన్ల పనులు ఐటీసీటీ నుంచే జరుగుతుంద న్నారు. ఆన్‌లైన్‌లో డేటా ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న ప్రతి వర్టి కల్‌పై అవగాహన కలిగి ఉండి, పోలీస్‌స్టేషన్‌ల లోని వర్టికల్ అధికారులకు ఆన్‌లైన్ మీటింగ్‌లు ఏర్పాటు చేయాలని సూచిం చారు. జిల్లాలో సైబర్ క్రైంపై వచ్చే ఫిర్యా దులపై వెంటనే సైబర్ క్రైం పోర్టల్‌లో అప్ లోడ్ చేయించాలన్నారు. ఆన్‌లైన్‌కు సంబంధించిన పనులను పెండింగ్‌లో పెట్టవద్దని సూచించారు. సోషల్ మీడి యాలో శాంతి భద్రతలకు విఘాతం కలి గించే పోస్ట్‌లపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌లలో జరిగిన కేసుల ఛేదనలో ఐటీసీటీ నుంచి అన్ని విధాలా సహకరించాలని ఎస్పీ ఆదేశిం చారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి, ఐటీసీటీ ఇన్‌స్పెక్టర్ రవికు మార్, ఎస్సైలు శైలజ, రాధిక, హెడ్ కాని స్టేబుల్ కేశవులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONOURABLE ADDL. JUNIOR CIVIL JUDGE AT : SHADNAGAR
O.S.No. 125 of 2016
Between:
B. Sirisha ...Plaintiff
AND
B. Padmamma & Others ...Defendants
To
Putta Sunitha, W/o. Narsimlu
Age 26 Years, Occ: H/W
R/o. Thirlapur Village
Kulkacherla Mandal
Ranga Reddy District
Take notice that the plaintiff filed above suit for partition and separate possession against you and others before the Hon'ble Addl. Junior Civil Judges Court Shadnagar and you have to appear before the said Hon'ble Court either in person or by your counsel on 23-01-2024 at 10.30 AM failing which the matter will be decided in your absence as per law.
//BY ORDER OF THE COURT//
Sd/- M. SRIDHAR
Advocate & Notary
Shadnagar, R.R. Dist.



ప్రజా సమస్యలపై

ఎమ్మెల్యే ఆరా

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య

నవాబుపేట, జనవరి 11 : మండల సాధారణ సర్వ సభ్య సమావేశం గురువారం ఎంపీపీ భవాని అధ్యక్ష తన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన రైతు బంధు, రైతు బీమా గతంలోనే మంజూరైనవి కదా వాటి స్థితి గురించి అధికారులను అడుగగా బీమా మంజూరైనవి ఇచ్చామని.. రైతు బంధు డబ్బులు ఎకరం ఉన్న రైతులకు వచ్చిందని సమాధాన మిచ్చారు. అంగన్‌వాడీల్లో పిల్లలకు అందాల్సిన పౌష్టి కాహారం సరిగా అందుతుందా.. సమయం పాటిస్తూ గర్భిణులకు కావాల్సిన సదుపాయాలను ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సభలో వైస్ ఎంపీపీ బందయ్యగౌడ్ కలుగజేసుకుని తనకు మర్యాదలు సరైనా రీతిలో దక్కడంలేదు పదవికి, పార్టీకి రాజీ నామా చేస్తున్నట్లు ఎమ్మెల్యే యాదయ్య ఎదుటే చెప్పి సభలో నుంచి వెళ్లిపోయారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పార్టీ ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తుందన్నారు. ఎవ్వరికీ ఇబ్బందులు ఉండవని.. ఇన్ని రోజులు లేని ఇబ్బందులు ఇప్పుడు ఎలా ఉంటాయో ఆలోచించి నిర్ణ యాలు తీసుకుంటే అందరికీ మంచిదని ప్రజాప్రతిని ధులకు సూచించారు. అంతకుముందు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అబ్ధిదారులకు అందజేశారు.

ట్రాక్టర్ బ్యాటరీ చోరీపై ఫిర్యాదు

దోమ, జనవరి 11: మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామా నికి చెందిన రఘురాం అనే రైతు తన పొలంలో ఉంచిన ట్రాక్టర్ నుంచి గుర్తుతెలియని వ్యక్తులు బ్యాటరీని దొంగిలించడంతో పాటు ట్రాక్టర్‌ను ధ్వంసం చేశారని గురు వారం దోమ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై రవిగౌడ్ కేసును విచారిస్తున్నట్లు తెలిపారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

పరిగి/కులకచర్ల, జనవరి 11: పీఆర్‌టీయూ టీఎస్ పరిగి మండల శాఖ రూపొందించిన 2024 సంవత్సరం క్యాలెండర్లను గురువారం పరిగిలో ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి ఆవిష్కరిం చారు. అలాగే కులకచర్ల మండల పరిధిలోని రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కూడా క్యాలెండర్‌ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దోమ అమర్నాథ్, జిహెచ్‌ఎంలు శంకర్, సుభాష్, అంజయ్య, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకటయ్య, రామాంజనేయులు, ఉపాధ్యక్షులు బుగ్గయ్య, వీరేశం, మధుసూదన్, నర్సింహులు, పరిగి మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీశైలం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన - తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేదీ: **22 జనవరి 2024**న మ. **12.30**గం. నుండి మ. **3.30** గం. మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	వికారాబాద్ RAR TG	xxxxxxxxxxxx4880	కంతి రమేష్	134060	09 డిసెంబర్ 23	40.6	37.35

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో మ. **12.30** గం. నుండి మ.**3.30** గం. మధ్య నిర్వహించబడును.
సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.
అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ
(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్, LXIII ఆఫ్ 1951 క్రింద నెలకొల్పబడినది)
రంగారెడ్డి (వెస్ట్) శాఖ

ఇ-వేలం అమ్మకం ప్రకటన
SARFAESI చట్టం, 2002 క్రింద చర/స్థిరాస్తుల అమ్మకం
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) & 9(1)తో చదువబడు

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన చర/స్థిరాస్తులు దిగువ తెలిపిన రుణగ్రహీత/లు మరియు ష్యూరిటీ/లు నుండి దిగువ వివరించిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా''** మరియు **''అక్కడ ఏమున్నదో అదే''** మరియు **''ఎటువంటి అవలంబన లేని''** ప్రాతిపదికన **16-02-2024**న విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు ష్యూరిటీలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా మరియు సెక్యూర్డ్ ఆస్తుల కొరకు తెలిసిన తాకట్టు రుణభారాల వివరాలు దిగువ తెలియజేయబడినవి:

రుణగ్రహీత/ హామీదారు	31-12-2023 నాటికి రుణ బకాయి మొత్తం (రూ. లక్షలలో)	ఆస్తి/ఆస్తుల వివరణ	డిమాండ్ నోటీస్ తేది	స్వాధీనతా తేది	రిజర్వు ధర (రూ. లక్షలలో)	బయానా (రూ. లక్షలలో)	బిడ్ గుణకాల మొత్తం
రుణగ్రహీత: **M/s. అన్నదాత ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న దానిని ఏకైక ప్రొప్రయిటర్: శ్రీ కనకం శివ శంకర్,** షాప్ నెం. 2/2/288, గ్రౌండ్ ఫ్లోర్ (సగం పోర్షన్), కొడంగల్ రోడ్, తాండూర్, వికారాబాద్ జిల్లా-501 141. **ష్యూరిటీ: శ్రీ కనకం శివ శంకర్,** తండ్రి: చంద్రశేఖర్, 8-6-73, హనుమాన్ స్ట్రీట్, తాండూర్, రంగారెడ్డి, తెలంగాణ-501 144.	120.54	**(a)** హైదరాబాద్, అమీర్‌పేట్ వద్దగల మున్సిపల్ నెంబర్లు 7-1-525 నుండి 527 మరియు 7-1-527/4 కలిగిన ఆవరణలో 704 చ.గజాల విస్తీర్ణంగల మొత్తం భూమిలో 32 చ.గజాల విస్తీర్ణపు అవిభాజ్య వాటా భూమితోపాటు కామన్ ఏరియాలతో సహా 1300 చ.అడుగుల విస్తీర్ణం, ''శ్రీ సాయి లలిత అండాల్ కమర్షియల్ కాంప్లెక్స్'' నాలుగవ అంతస్తులో ఆఫీస్ స్పేస్ **నెం. 401**లో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్. సరిహద్దులు: **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఆఫీస్ స్పేస్ నెం. 403, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఖాళీ, పడమర: లిఫ్ట్/స్టెయిర్‌కేస్ మరియు ఆఫీస్ స్పేస్ నెం. 402. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి భవనం, దక్షిణం: 12 అడుగుల లేన్, తూర్పు: 60 అడుగుల మెయిన్ రోడ్, పడమర: పొరుగువారి ఆస్తి.	22.08.2019	02.03.2020	73.84	9.23	0.50
		(b) హైదరాబాద్, అమీర్‌పేట్ వద్దగల మున్సిపల్ నెంబర్లు 7-1-525 నుండి 527 మరియు 7-1-527/4 కలిగిన ఆవరణలో 704 చ.గజాల విస్తీర్ణంగల మొత్తం భూమిలో 23 చ.గజాల విస్తీర్ణపు అవిభాజ్యవాటా భూమితోపాటు కామన్ ఏరియాలతోసహా 900 చ.అడుగుల విస్తీర్ణం, ''శ్రీ సాయి లలిత అండాల్ కమర్షియల్ కాంప్లెక్స్'' నాలుగవ అంతస్తులో ఆఫీస్ స్పేస్ **నెం. 402**లో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్. సరిహద్దులు: **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఆఫీస్ స్పేస్ నెం. 404, దక్షిణం: ఖాళీ, తూర్పు: లిఫ్ట్/స్టెయిర్‌కేస్ మరియు ఆఫీస్ స్పేస్ నం. 401, పడమర: పొరుగువారి ఆస్తి. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి భవనం, దక్షిణం: 12 అడుగుల లేన్, తూర్పు: 60 అడుగుల మెయిన్ రోడ్, పడమర: పొరుగువారి ఆస్తి.	22.08.2019	02.03.2020	51.12	6.40	0.50
		(c) హైదరాబాద్, అమీర్‌పేట్ వద్దగల మున్సిపల్ నెంబర్లు 7-1-525 నుండి 527, 527/1, 527/2 మరియు 7-1-527/4 కలిగిన ఆవరణలో 704 చ.గజాల విస్తీర్ణంగల మొత్తం భూమిలో 35 చ.గజాల అవిభాజ్యవాటా భూమితోపాటు కామన్ ఏరియాలతోసహా 1400 చ.అడుగుల విస్తీర్ణం,''శ్రీ సాయి లలిత అండాల్ కమర్షియల్ కాంప్లెక్స్'' నాలుగవ అంతస్తులో ఆఫీస్ స్పేస్ **నెం. 404**లో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్. సరిహద్దులు: **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: ఫ్లాట్ నెం. 401 మరియు 402, లిఫ్ట్/స్టెయిర్‌కేస్, తూర్పు: ఆఫీస్ స్పేస్ నెం. 403, పడమర: పొరుగువారి ఆస్తి. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: 15 అడుగుల రోడ్, తూర్పు: 60 అడుగుల రోడ్, పడమర: పొరుగువారి ఆస్తి.	22.08.2019	02.03.2020	79.52	10.00	0.50
ష్యూరిటీ: శ్రీ కనకం శివ శంకర్, తండ్రి: చంద్రశేఖర్, 8-6-73, హనుమాన్ స్ట్రీట్, తాండూర్, రంగారెడ్డి, తెలంగాణ-501 144.		రంగారెడ్డి జిల్లా, తాండూర్ మున్సిపాలిటీ, షాహీపూర్ వద్ద గల 3 పాలిషింగ్ మెషీన్లు మరియు ఒక కటింగ్ మెషీన్‌తో RCC రూఫ్‌తో 855 చ.అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన షాహీపూర్ యొక్క సర్వే నెం. 84/Eలో 726 చ.గజాల విస్తీర్ణం, లేబర్ రూములతో పాలిషింగ్ షెడ్ యావత్తులో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్ మరియు సరిహద్దులు: ఉత్తరం: సీతారామయ్య ప్లాట్, దక్షిణం: శెరి 2-0 & సర్వే నెం. 84/Eలో భూమి, తూర్పు: సర్వే నెం. 84/Eలో మిగిలిన భూమి మరియు పడమర: కొడంగల్ నుండి తాండూర్ రోడ్.	22.08.2019	02.03.2020	145.20	18.15	1.00

అమ్మకం నిర్ణయం గౌరవనీయ DRT, హైదరాబాద్ సమక్షంలో పెండింగ్‌లో ఉన్న S.A.No.63/2023లో తుది ఫలితానికి లోబడి ఉంటుంది.
ఇ-వేలం తేదీ & సమయం: ఇ-వేలం 16-02-2024న ఉ॥ 11.00 గం. నుండి మ॥ 12.45 గం. వరకు ఐదు నిమిషాల సమయంగల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్‌తో పోర్టల్: https://www.bankauctions.in ద్వారా జరుగుతుంది.
వేలంలో పాల్గొనుటకు మరియు తమ బిడ్డను దాఖలు చేయుటకు ముందు వెబ్ పోర్టల్స్: **http://esfc.telangana.gov.in** మరియు **https://bankauctions.in**లో లభించే ఇ-వేలం సవివరమైన నియమ నిబంధనలను చూడవలసిందిగా కాగోరు బిడ్డర్లు సూచించబడుతున్నారు. ప్రతి టెండరుదారు అమ్మకం కొరకు నియమ నిబంధనలను అంగీకరించినట్లుగా భావించబడతారు.
బయానాను దిగువ ఖాతా: కెనరా బ్యాంక్, అబిడ్ రోడ్ శాఖ, అకౌంట్ నెం. 30291010002190 (IFSC కోడ్: CNRB0013029)లో NEFT/RTGS ద్వారా చెల్లించాలి. బయానాతోపాటు టెండరు ఫారం స్వీకరణకు ఆఖరి తేదీ: 14-02-2024న సా॥ 5.00 గం.
ఇ-వేలం టెండరు ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం సాధారణ నియమ నిబంధనలు కలిగిన ఇ-వేలం బిడ్ డాక్యుమెంట్ **https://esfc.telangana.gov.in/** మరియు **https://bankauctions.in**లో లభిస్తుంది. ఏవేని తదుపరి వివరాలు/స్పష్టీకరణల కొరకు కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారిని **మొబైల్ నెం: 9959100428**పై సంప్రదించవచ్చును.
ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 09-01-2024

సం/- అధీకృత అధికారి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ
రంగారెడ్డి (వెస్ట్) శాఖ
5-9-194, చిరాగ్ అలీ లేన్, P.B. No: 165, హైదరాబాద్-500 001.
9866512501, 040 – 23201646, 23202550, 23202551, Fax :(040)-23202972
e-mail: rrw-general@tgsfc.in